www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 20 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :24 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-


## అమెరికాతో టారిఫ్ సమస్యలకు 8-10 వారాల్లో పరిష్కారం

అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాలు మరో రెండు నెలల్లో పరిష్కారమవుతాయని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇవి సానుకూలంగానే ఉన్నాయి. ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలతో వాణిజ్య ఒప్పందం కోసం కృషి చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌పై తుది నిర్ణయం తీసుకోవడమే కాకుండా పరస్పర సుంకాల రేటును ఇప్పుడున్న 25 శాతం నుంచి దాదాపు 10-15 శాతానికి తగ్గించే అవకాశం




## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

- మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా?
- ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా?
- ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం.
- మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు



## భారత్ దాడి నిజమే

- కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడి
- తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు
- భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం
- ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పాకిస్థాన్



## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే

- "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది
- అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది
- ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు
- ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం"

## ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీ



- కవిత వ్యవహారం.. కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమే:
- "ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై భారత రాష్ట్ర సమితి నేతలకే స్పష్టత లేదు
- ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు అన్నారు
- 37 మంది కాదని కేటీఆర్ ఇంకో సంఖ్య చెప్తున్నారు.
- కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారు..
- నా మాటలతో లోకేశ్‌కు ఎలాంటి సంబంధం లేదు
- హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం
- "హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు
- నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం
- ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం.
- వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం

దిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని పేర్కొన్నారు. "ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై భారత రాష్ట్ర సమితి నేతలకే స్పష్టత లేదు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు అన్నారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో సంఖ్య చెప్తున్నారు. ఇంటికొచ్చిన వాళ్లకు కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా..?" అని సీఎం ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం సుప్రీం కోర్టులో ఉంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం ఏం చెప్తుందో వేచి చూస్తున్నాం. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మళ్లీ కోర్టుకు వెళ్లాలా? వద్దా? అనేది అప్పుడే నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం తెలిపారు. కేసీఆర్ కుటుంబాన్ని - మిగతా3లో



## సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు..!

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం.
- ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు
- ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు.

హైదరాబాద్

రేవంత్ రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులో భాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరోవైపు - మిగతా3లో



## మన హైస్కూల్లో రేవంత్ ఫెయిల్

- అందుకే కేసీఆర్ పంపించేశాడు
- రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాదులో మాత్రం బీఆర్ఎస్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు
- హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వనగరంగా మార్చిన బీఆర్ఎస్‌ను అన్ని స్థానాల్లో గెలిపించారు
- మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ఆయన సతీమణి సునీతమ్మ మీ ముందుకు వచ్చింది.
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది.
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమే.

హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మన దగ్గర రేవంత్ రెడ్డి హైస్కూల్ చదుకున్నాడు. పిల్లగాడు బాగా చదవడం లేదని, ఫెయిల్ అయ్యిండని కేసీఆర్ పంపించేశాడు అని కేటీఆర్ చురుకలంటించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాదులో మాత్రం బీఆర్ఎస్‌ను - మిగతా3లో

## కేసీఆర్‌ది చాణుక్య వ్యూహం



- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు.
- ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు.
- 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి వచ్చే వ్యూహం రూపొందిస్తున్నారు
- రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన అసంతృప్తి, ఇరిగేషన్ సమస్యలు, ఆర్థిక సంక్షోభాలు ? ఇవన్నీ కేసీఆర్ దీర్ఘకాలిక ఆలోచనలో భాగమే
- 2023 ఎన్నికల ఓటమి తర్వాత, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోకి వెళ్లిపోయారు
- ఇది కేవలం ఆరోగ్య సమస్యలు లేదా డిమోరలైజేషన్ కాదు ? ఇది ఒక ఆచరణాత్మక మౌనం.

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఒక అపార చాణక్యుడిలా గుర్తింపు పొందాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండేళ్లు పూర్తి అవుతున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ యాక్టీవ్ అవుతున్నారు. ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి - మిగతా3లో



## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్

- బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా ప్రకటించాలన్న అభ్యర్థనను అడ్డుకున్న అగ్రరాజ్యం
- పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి
- ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన
- తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు

## అమెరికాలో మాంద్యం ముప్పు

- ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.
- ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం

# మంజునాథ్ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటాం

**తల్లీ తండ్రి మరణంతో దిక్కుతోచని స్థితిలో చిన్నారులు**

**మంజునాథ్ కుటుంబం రోడ్డున పడడం బాధాకరం**

**చిన్నారులకు విద్యాబుద్ధులు చెప్పిస్తాం...**

**రూ 36 వేల ఆర్థిక సహాయం అందజేత**

**డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** విధి వక్రీకరించి "మంజునాథ్" కుటుంబం రోడ్డున పడడం దురదృష్టకరమని, అత్యంత బాధాకరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వర్గల్ మండలం గౌరారం గ్రామంలో మృతి చెందిన మంజునాథ్ సంతానం నైనిక, అక్షయ్ లను శుక్రవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే చిన్నారుల దీనస్థితిని కలెక్టర్ దృష్టికి తెచ్చి విద్యాబుద్ధులు చెప్పించేందుకు దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. కాగా గ్రామానికి బ్రతుకుతెరువు నిమిత్తం వచ్చిన మంజునాథ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమై అనారోగ్యం బారిన పడి మృతి చెందగా, అప్పుల పాలైన భారతమ్మ, కవిత ఆత్మహత్య చేసుకోవడం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి దుస్థితి ఎవరికి రావద్దని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంజునాథ్ తండ్రి కూడా మృతి చెందినట్లు తెలుస్తుండగా, ఆ ఇద్దరు చిన్నారుల్లో అనాధలనే భావన లేకుండా ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అంతేకాకుండా మానవతావాదులు ముందుకు వచ్చి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తరపున రూ 36 వేల ఆర్థిక సహాయం అందించగా, భవిష్యత్తులో చిన్నారులకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, గౌరారాం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహ గౌడ్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు బోర్క నర్సింలు, కాంగ్రెస్ నేతలు తాళ్ళ భాను గౌడ్, కరుణాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు ఆడడంలో కాంగ్రెస్ పార్టీది అందే వేచిన చేయి..

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...**



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** పెగడపెల్లి:ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తుకొస్తాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని ప్రజాస్వామ్యం,రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మైనారిటీలు ప్రమాదంలో ఉన్నారని రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయని హిందీ భాషను రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం వలన ప్రాంతీయ భాషలు ప్రమాదంలో పడ్డాయని దుష్ప్రచారం చేసి ఇప్పుడు కొత్తగా మీ ఓటు ప్రమాదంలో పడిందని ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని కానీ ఇవన్నీ ఏవీ ప్రమాదంలో పడలేదని ప్రమాదంలో పడింది 65సంవత్సరాలు దేశాన్ని పాలించిన నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడబోతుందని తెలుసుకొని దేశప్రజల దృష్టిని మరల్చడానికి ఓటు చోరీ అంటూ రోడ్లపై తిరుగుతిన్నారని పేర్కొన్నారు.స్వాతంత్రానంతరం నెహ్రూ కాలం నుండి అసలైన ఓటు చోరీ కి పాల్పడింది నెహ్రూ కుటుంబ సభ్యులేనని విమర్శించారు.1947 రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకుగాను 12ఓట్లు సాధించిన సర్దార్ పటేల్ ప్రధాన మంత్రి కాకుండా ఒక్క ఓటు వచ్చిన నెహ్రూ ప్రధాన మంత్రి అయి ఓటు చోరికి పాల్పడ్డారని అన్నారు. తర్వాత అడ్డదారిలో గెలిచిన ఇందిరాగాంధీ నియామకం చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇస్తే తీర్పును కాలరాసి అత్యవసర పరిస్థితి ప్రకటించి ఓటు చోరికి పాల్పడ్డారని అన్నారు.1968లో సోనియా వివాహం జరిగితే 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదని కాని 1983లో జరిగిన ఎన్నికల్లో సోనియా ఓటు వేసి ఓటు చోరికి పాల్పడిందని పీవీ నరసింహ రావు ప్రధాన మంత్రి అయ్యక జరిగిన బల ప్రదర్శనలో పార్లమెంటు సాక్షిగా ఎంపీలను కొనుగోలు చేసి డబ్బుల సూటుకేసులు మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసి ఓటు చోరికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 100నియోజకవర్గాల్లో ఓటు చోరీ జరిగింది అని చేస్తున్న ప్రచారం అది నిజమే అయితే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 99 నియోజకవర్గాలతో పాటు హైద్రాబాద్ నుండి గెలిచిన అసదుద్దీన్ నియోజవర్గాల్లో మరియు కర్ణాటకలోని నంజెగౌడ ఎన్నిక చెల్లనేరదు కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీకి పాల్పడినట్లు రాహుల్ గాంధీ ఒప్పుకోవాలని అన్నారు. బిజెపి ఓటు చోరికి పాల్పడేది అయితే వాజపేయి గారు ఒక్క ఓటు తేడాతో ప్రధాన మంత్రి పీఠాన్ని వదులుకునే వారు కాదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని ధర్మ సత్రంగా మార్చి పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి వచ్చిన రోహింగ్యాలకు అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకుందని ఆరోపించారు. ఆపరేషన్ సింధూర్ ను పాక్ విదేశాంగ మంత్రి ఒప్పుకున్న రాహుల్ ఒప్పుకోలేదని ఇప్పుడు నేపాల్ లో జరిగిన సంఘటన భారత్ లో జరిగే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించడం శత్రుదేశాలకు మద్దతు తెలిపే విధంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నాయకులకు గ్యారంటీ వారంటీ అయిపోయిందని అందుకే మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు శేరు అంజన్న తోడేటి గట్టయ్య బిజెవైఎం నాయకులు పూసాల సునీల్,మహేష్, శ్రీరామ్ చారి,చిక్కుల మహేశ్, భాసవేణి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సరదాకు మోటార్ సైకిల్ నడిపి ప్రమాదాలకు గురికావద్దు

**సింగాటం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ మరియు తదితర అవగాహన కల్పించిన గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు**

**విద్యార్థి దశ చాలా కీలకం దీనిని సద్వినియోగం చేసుకున్న వారు బాగుపడతారు**

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు**

**మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరము మరియు చట్ట ప్రకారం నేరం**

**ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు గజ్వేల్ షీటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్ :

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు**

**-శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ అధికారుల ఉద్యోగ సంఘం**



**సామాన్యుడి అస్త్రంపెగడపల్లి :** పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్ ను ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జారీ చేసారు.పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ సస్పెండ్ కావడంతో, మేడిపల్లి నాయబ్ తహసీల్దార్ గా పని చేస్తున్న ఆనంద్ కుమార్ ను పెగడపల్లి ఫుల్ అడిషనల్ ఛార్జ్ తహసీల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆనంద్ కుమార్ కు జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ అధికారుల ఉద్యోగ సంఘం శుభాకాంక్షలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన వారోత్సవాలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన వారోత్సవాల సందర్భంగా లయన్స్ జిల్లా 320 ఎఫ్ గవర్నర్ డా చంద్ర శేఖర్ ఆర్య మరియు వారి సతీమణి డా . రాజేశ్వరి పుట్టిన రోజు సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అద్వర్యం లో లయన్ బైరుగౌతమ్ తన 20వ సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా మొదటిసారి రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో రక్తదానం చేయడం పై అవగాహన వచ్చినందుకు అలాగే రక్తదానం చేసినందుకు రక్తదాతను అభినందించారు, అలాగే ఇలాంటి పిల్లలను చూసి యువత ఎంతో స్ఫూర్తి పొందాలని అలాగే రక్తదానం చేసి వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు కరుణాకర్ రాజు మోర్తాల దివ్య రక్త దాతలకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

## రామ నామమే శాశ్వతం

**రామకోటి వ్రాయండి, వ్రాయించండి. తరించండి**

**జీవితంలో ఏదీ శాశ్వతం కాదు, చేసుకున్న పుణ్యం తప్ప**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కోట్లాది సంఖ్యలో లిఖించిన రామనామలతో అద్దాల మందిరంలో కొలువైన శ్రీ సీతారామచంద్రుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రామకోటి రామ నామాలను లిఖించి తరించాలన్నారు. వ్రాయని వారు ఉంటే ఉంటే రామకోటి కార్యాలయంలో రామకోటి పుస్తకాన్ని తీసుకోవాలన్నారు. పుట్టేటప్పుడు ఏదో సాధించాలని, పిడికిలి బిగించి మరీ ప్రాణం పోసుకుంటామని, పోయేటప్పుడు సాధించింది ఏమి కూడా తీసుకుపోలేదని అరచేతిని ఆకాశానికి, చూపించి ప్రాణాలు వదిలేస్తామన్నారు. జీవితంలో ఏది శాశ్వతం కాదన్నారు. నీవు చేసినమంచి పని తప్ప అని రామభక్తులకు సందేశాన్ని ఇచ్చారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ ని సందర్శించారు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** రోగులకు సరి అయిన వైద్యం అందించాలని కోరుతూ వారిని పరామర్శించి, వారికీ ధైర్యాన్ని చెప్పి,అక్కడి వసతులు గురించి డాక్టర్ లని అడిగి తెలుసుకొవడం జరిగింది జనగామ జిల్లా వ్యాప్తంగా డెంగీ మలేరియా వ్యాధులు వ్యాపించిన తరుణం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ ని సందర్శించి రోగులకు సరి అయిన వైద్యం అందించాలని కోరుతూ వారిని పరామర్శించి,వారికి ధైర్యాన్ని చెప్పి,అక్కడి వసతులు గురించి డాక్టర్ లని అడిగి తెలుసుకొవడం జరిగింది. జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ వ్యాధి గ్రస్తులతో నిండిపోయింది. బెడ్స్ సరిపోక రోగులకు బయట వార్డు లోనే వైద్యం చేస్తున్నారు సరి పడే బెడ్స్ వేసి నాణ్యమైన మందులు ఇచ్చి స్వస్థతలకు చేకూర్చాలని తెలిపారు ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా ప్రధాన



కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి బీజేపీ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనీల్ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, కేశపురం రవిరాజ్ తోకల హరీష్, చంద్రయ్య రాజు మొదలగు వారు పాల్గొన్నారు

# హన్మంతాపూర్ పాఠశాలకు క్రీడా దుస్తుల వితరణ





**సామాన్యుడి అస్త్రం జనగామ :** ప్రాథమిక పాఠశాల, హన్మంతాపూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దాత లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ పజ్జూరి జయహారి పాఠశాలలో చదువుతున్న 48 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆటలాడే సమయంలో సౌకర్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో వీటిని అందజేశారని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయం అని, పది మందికి సహకరించే తపన మనిషిలో ఉంటేనే జన్మత సార్థత చేకూరుతుందని, తృప్తినిస్తుందని దాతలు విద్యార్థులకు అందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని క్రియేటివిని పెంచుతుందన్నారు. ప్రతి సంవత్సరం తన సొంత ఊరి పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షులు బండ దయాకర్ కార్యదర్శి సిహెచ్ బాబు ట్రెజరర్ కాసం సుకుమార్ గ్రామ పెద్దలు పగడాల నర్సయ్య,కాల్వ అశోక్, ఈదునూరి సత్తయ్య, వల్లాల లక్ష్మయ్య, ఇరిగి యాదగిరి,పండుగ అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యావతి, గుర్రాల కరుణాకర్, అంగన్వాడి టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ భారత స్కౌట్స్ గైడ్స్ డివోసి ఆదేశాల మేరకు జనగామ రైల్వేలో 'స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ :** సికింద్రాబాద్ భారత స్కౌట్స్ గైడ్స్ డివోసి ఆదేశాల మేరకు ప్రశాంత్ సార్, ఏలియా సార్ ఆధ్వర్యంలో జనగామ రైల్వేలో 'స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం'ను ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ ధ్యేయంతో చేపట్టబడింది. సమాజంలోని ప్రతి ఒక్కరు చైతన్యవంతులై ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రత్యేక కార్యక్రమం, వాక్థాన్ నిర్వహించగా, 19న శ్రమదానం ఒక రోజు, ఒక గంట, అందరం కలసి అనే కార్యక్రమంలో రైల్వే ఉద్యోగులు పాల్గొననున్నారు. భారత స్కౌట్స్ గైడ్స్ సహకారంతో జనగామ రైల్వే స్టేషన్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్టేషన్ పరిసరాల్లో మరింత శుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నక్క తిరుపతి యాదవ్, ఎండి హాఫిజ్, బుకింగ్ క్లర్క్ సంతోష్, రేణుక, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు




# ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి.

## పీ.ఎస్.హెచ్.ఎం.ఏ.రాష్ట్రఅధ్యక్షులు,బి.మురలీధర్ గౌడ్

**సామాన్యుడి అస్త్రంపెద్దపల్లి :** జీ.వో.ఎం.ఎస్. నెంబర్ 25 ను సవరించి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడి కేటాయించాలని ప్రాథమిక పాఠశాల హెడమాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి మురలీధర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో సంఘ సభ్యత్వంలో భాగంగా విచ్చేసి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల అనేది విద్యా వ్యవస్థకు పునాది లాంటిదని ప్రాథమిక విద్యలో ఉపాధ్యాయుల సంఖ్య పెంచినట్లయితే బాల్య దశలో ఉన్న విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుతుందని తద్వార వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం అరవై మంది విద్యార్థుల వరకు కేవలం ఇద్దరు టీచర్ల తో బోధనా అభ్యసన ప్రక్రియ జరుగుతుందని దీనివల్ల విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి జరగదని తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటూ, పాఠశాల పరిపాలనా విధులు మాత్రమే నిర్వహించుటకు ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పీ.ఎస్ ఎచ్.ఏం.ను కేటాయించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులను జిల్లా మరియు మండల కమిటీ కార్యవర్గం ఘనంగా శాలువా, మెమోంటోలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి , జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు అత్తె రాజారాం, తాళ్ళపెల్లి రమేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోట శ్రవణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే. మల్లారెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి నూతి మల్లన్న,రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కే.మధుసూదన్ రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి పులి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంఘటన కార్యదర్శి సముద్రాల ప్రవీణ్ కుమార్, ధర్మారం, కటికనపల్లి, కొత్తూరు ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మోతిలాల్ నాయక్, ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




# 17వ వార్డులో పేరుకుపోయిన చెత్త పట్టించుకోని మున్సిపల్ కమిషనర్

-ప్రజల ప్రాణంతో చెలగాటం ఆడుతున్న మున్సిపల్ కమిషనర్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** 17వ వార్డులో చెత్త సేకరించాలని మున్సిపల్ కమిషనర్ కు మెమోరాండం సిపిఎం పాము శ్రీకాంత్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు శుక్రవారం 17వ వార్డు శాఖ నుండి మున్సిపల్ కమిషనర్ కు మెమోరడం ఇవ్వడం జరిగింది సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు పాము శ్రీకాంత్ మాట్లాడుతు పట్టణంలో పేరుకుపోయిన చెత్త నిలువలు తీసివేయాలని అలాగే మోరీలు క్లీన్ చేయాలని, ఇట్టి సమస్యల గురించి వార్డ్ ఇన్చార్జిలకి చాలాసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని, వారు మాకు సిబ్బంది లేదని చెత్త సేకరించడం లేదు.ముఖ్యంగా 17వ వార్డు వెంకన్న కుంటలో జనగామలో అధికారికంగా ఎక్కడలేని మూడు నాలుగు కేసులు డెంగ్యూ జరాలు వచ్చాయి కానీ అధికారులు మాత్రం ఫాగ్ కొట్టడం లేదు మోరీలు తీయడం లేదు బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు దోమలు కుట్టి డెంగ్యూ జ్వరాలు వస్తున్న ప్రజల ప్రాణాలతో చెలగాట మారుతున్న మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా తక్షణమే 17వ వార్డులో మున్సిపల్ కమిషనర్ స్పందించి దోమల మందు కొట్టించి మోరీలు తీయించాలని వారు అన్నారు లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూజారి సతీష్, వేముల రవీందర్, చిలువేరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలగని దీపాలు, చీకటేదే రాజ్యం

భయాందోళనకు గురవుతున్న ప్రజలు :

**సామాన్య అస్త్రం దేవీపట్నం :**.ఇందుకూరు పంచాయతీ కొత్తవీధి గ్రామంలో 20 లో 15 స్తంభాల దీపాలు వెలగడంలేదు. రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయంగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి విది దీపాలు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని గత నెల రోజులుగా స్థానిక సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకపోయింది. ఇక దీపాలు వెలగక చీకట్లో వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని గృహయజమానులు విష పురుగుల సంచారంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



# జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో జనగామ జిల్లా వైష్ణవి స్కూల్ విద్యార్థి సత్తా




**సామాన్యుడి అస్త్రం జనగామ:** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఫస్ట్ ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో జనగామ జిల్లాకు చెందిన వైష్ణవి స్కూల్ స్టూడెంట్ మెడల్ సాధించడం జరిగింది. వైష్ణవి స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ నాథ్ సార్ మాట్లాడుతూ మెడల్ సాధించిన విశ్వనాధ్ శివాని కి అభినందించారు. శివాని ఇప్పటివరకు చాలా మెడల్స్ సాధించడం జరిగింది. చదువుతోపాటు స్పోర్ట్స్ కూడా నేర్పించాలి అప్పుడు పిల్లలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు అని తెలియపరిచారు.డీన్ సంతోష్ సార్,ఇంచార్జ్ సాధన గారు సమీరా పి ఈ టి మౌనీష, మేడం కోచ్ ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసేడు గ్రామంలో స్వస్థనారిస్వశక్తి పరివార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




**సామాన్యుడి అస్త్రం, ఇల్లంతకుంట:** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో స్వస్థనారిస్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ తులసీదాస్ పర్యవేక్షణలో బీపీ, షుగర్, రక్తహీనత తదితర టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ మందులు వాడుతున్న వారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కూడా ఉచితంగా అందుబాటులో ఉంటాయని వైద్యులు తెలిపారు. ప్రతి మహిళ తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. రక్తహీనత, డెంగ్యూ, మలేరియా వంటి టెస్టులు ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, సిబ్బంది శ్యామల, సత్య, బాలశౌరి, ఆశా వర్కర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లపై ఆందోళన

జే ఏ సి.ఆధ్వర్యంలో ప్రగాఢ నిరసన ఉద్యోగుల ఐక్యతే శక్తి




**సామాన్యుడి అస్త్రం పాడేరు:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు లో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల ఆదేశాల మేరకు పాడేరు ప్రధాన విద్యుత్ కార్యాలయం లో ఈరోజు జే ఏ సి.ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలు అంతా ఏకతాటిపైకి వచ్చి తమ సమస్యల పరిష్కారానికి బలమైన డిమాండ్లను వినిపించారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో విద్యుత్ కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా నాయకులు, ఇంజనీర్లు, లైన్‌మెన్లు, కాంట్రాక్టు కార్మిక ప్రతినిధులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. నాయకులలో ముఖ్యంగా ఏ పి ఎస్ ఇ బి. అసోసియేషన్ అధ్యక్షుడు, కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రతినిధులు, విద్యుత్ ఉద్యోగుల ఫెడరేషన్ నేతలు పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులు చేసిన ప్రధాన డిమాండ్లలో నగదు రహిత మెడికల్ పాలసీ అమలు, 19992004 ఉద్యోగులకు , పనిభారానికి తగ్గ అదనపు పోస్టుల మంజూరు, లను రెగ్యులర్ లుగా చేయలని డిమాండ్ అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు నేరుగా జీతాలు చెల్లించడం, పెండింగ్‌లో ఉన్న ల మంజూరు, కారుణ్య నియామకాల పాత విధానం అమలు వంటి అంశాలను నేతలు బలంగా ఉటంకించారు. "కొత్త రెగ్యులేషన్లు రద్దు పాతవే కొనసాగాలి" అంటూ నినాదాలు గర్జించాయి. జిందాబాద్ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది. ప్రభుత్వమే తమ డిమాండ్లను తీర్చేవరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి





సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి


విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ అన్నారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాగం నాగేందర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసిన అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా రాగం మాట్లాడుతూ... ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకపాత్ర అని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు పెద్దపీట

# మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణ

# వడ్డీ లేని రుణాల పథకం






**సామాన్యుడి అస్త్రం, కూకట్ పల్లి :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా%-%శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ (సీతక్క) ఘనంగా ప్రారంభించారు. పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. శేరిలింగంపల్లి ఐటీ కంపెనీల సి యస్ ఆర్ నిధులను మహిళా శిక్షణకు వినియోగిస్తాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని కూడా ఇక్కడి మహిళలకు ఇస్తాం" అని తెలిపారు. లైట్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్టుమిషన్, ఉపాధి కల్పన తరగతులు వంటి పలు నైపుణ్య శిక్షణలు అందించబడుతున్నాయి.

అలాగే మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా మోటారు డ్రైవింగ్ ట్రైనింగ్ కూడా ప్రత్యేకంగా ప్రారంభించారు. మొవో సంస్థ ఆధ్వర్యంలో టు వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేయగా, గ్రీన్ ఆటోలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ %-% "ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థిక స్వావలంబన అవసరం. చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళకు గౌరవం లభిస్తుంది. శిక్షణ అనంతరం వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సోలార్ పవర్ ప్లాంట్లు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్ టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలు కూడా మహిళలకు కల్పిస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉచిత శిక్షణ, రవాణా సదుపాయాలు కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండి చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్స్ లో 16 నెలలుగా చెల్లించని మెస్ బిల్లులు.. మూసివేసే దశగా హాస్టళ్ళు

**28 నెలలుగా చెల్లించని హాస్టల్ అద్దె భవనాలు అద్దె**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ :** గత 16 నెలలుగా ఎస్టీ హాస్టల్స్ లో మెస్ బిల్లులు చెల్లించడం లేదని, అలాగే .. 28 నెలలుగా హాస్టల్ అద్దె భవనాలు అద్దె చెల్లించడం లేదని,దీనితో హాస్టళ్ళు మూసివేసే దశ లో ఉన్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ తో కలిసి మాట్లాడారు.16 నెలల నుంచి రాష్ట్రంలోనే ఎస్టీ హాస్టల్స్, మెస్ బిల్లులు కూరగాయల చిల్లులు నిత్యవసర వస్తువులు చిల్లులు డబ్బులు చెల్లించబడలేదు. దీని మూలంగా హాస్టల్లో నిర్వహింది లేక ఇబ్బంది గురియితునారు హాస్టల్ వార్డెన్లు విద్యార్థులు ఇబ్బంది కలగకుండా అప్పులు తెచ్చి హాస్టల్లోనూ అతి కష్టంగా నిర్వహిస్తున్నారు కానీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదు అప్పులకు వడ్డీలు కట్టలేక కూరగాయలు మాంసం గుడ్లు ఇతర నిత్యవసర వస్తువులు సప్లై చేసిన వారికి డబ్బులు ఇవ్వక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నరు..ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ అని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి అద్దె భవనాలు యజమానులకు గత 28 నెలలుగా అద్దె బిల్లులు చెల్లించడం లేదు టోకెన్లు కూడా జారీ చేశారు కానీ బిల్లులు పాస్ చేయడం లేదు దీని మూలంగా ట్యాంకులో అప్పులు తెచ్చి భవనాలు కట్టిన వారికి బ్యాంకు చేస్తులు కట్టకపోవడంతో బ్యాంకుల భవనాలు స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం అంటున్నారు.రాష్ట్రంలో ఎస్టీ కాలేజ్ హాస్టల్ లో సరిపోను లేక హాస్టల్ సీట్లు దొరకక చాలామంది గిరిజన బిడ్డలు చదువు కు దురమవుతున్నారన్నారు.50 గా కాలేజీ హాస్టల్స్, 100 ఃఅ కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.వవ సమావేశం లో గుజ్జ కృష్ణ,అనంతయ్య,నంగగోపాల్,శివకుమార్ యాదవ్,రవి యాదవ్,నరేష్ గౌడ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, స్వచ్ఛత మనందరి భాద్యత

**స్వచ్ఛత హి సేవా పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల :** ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యం స్వచ్ఛతను పాటించడం మనందరి బాధ్యత అందుకే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఎవరి కుటుంబం పరిధిలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దాదాపు దరిచేరవని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛత హీసేవా కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు జగిత్యాల జిల్లాలోని అన్నీ గ్రామలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు చెత్త నిల్వ ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రంగా,పాఠశాలలు, ఏడబ్యూసి, పీహెచ్సి, మార్కెట్, పబ్లిక్ ప్లేసెస్, దేవాలయాలు, శుభ్రపరచడం, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు పరిశుభ్రతా అవగాహన కార్యక్రమాలు, ఎం పి హెచ్ డబ్ల్యూ లకు హెల్త్ క్యాంపస్ లు నిర్వహించడం, సింగల్ యుజ్ ప్లాస్టిక్ నష్టాల గురించి వివరించారు.అక్టోబర్ 2 గాంధీ జయంతి ని ఉత్సవంలా జరపాలని తెలిపారు. సెప్టెంబర్ 25న ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమాన్ని అందరు కలిసి ఒక గంట శ్రమదానంతో గ్రామంలోని ప్రజా స్థలల్లో చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఆర్డీవో రఘువరన్, ఎస్బిఎం కన్సల్టెంట్ లు ఎం.హరిణి, జి. చిరంజీవి లు పాల్గొన్నారు .

## సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్ష సమావేశం**

**జగిత్యాల :** సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లాలో నమోదు ఆయన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య , సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల పట్టివేత,బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు నమోదు చేసి, బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐ లకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అదికారులు సమన్వయం తో పని చేయాలని,తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్,రామ్ నరసింహా రెడ్డి,సుధాకర్, కరుణాకర్,రవి, సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ, సైబర్ క్రైమ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుండి దుర్గదేవి శరన్నవరాత్రోత్సవాలు

**పొలాస ఆలయంలో కరపత్రం ఆవిష్కరించిన నిర్వాహకులు**

**జగిత్యాల :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22 న దుర్గమాతాలను ప్రతిష్టించనుండగా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు.శుక్రవారం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రీలలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.జగిత్యాలతో పాటు కోరుట్లలో దుర్గమాత విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దనుండగ జిల్లా వ్యాప్తంగా దేవి విగ్రహాలను అక్కడినుంచే కొనుగోలు చేస్తూన్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల కోసంబుగ్గారం మండలంలోనిచందయ్యాపల్లెలో యువకులు మొదటి సారి దుర్గమాతాను నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ, జయదుర్గ, వనదుర్గ, కనకదుర్గ, విజయదుర్గ తదితర పేర్లతో నిర్వాహకులు దుర్గమాతాను నెలకొల్పి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని తొమ్మిది రోజులపాటు కొలిచి దసరా పండుగనాడు నిమజ్జనం చేస్తారు.అందులో భాగంగా బుగ్గారం, చిన్నాపూర్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, గొల్లపల్లి, పెగడపల్లి మండలం బతికేపల్లి, జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దుర్గదేవిని ప్రతిష్టించనున్నారు.ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను పొలాస ఆలయంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ లలితామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి అన్నీ ఏర్పాట్లు చేశామని రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరణ చేస్తామన్నారు.22 న బాల త్రిపుర సుందరిగా, 23 న గాయత్రి దేవిగా, 24న మీనాక్షి దేవిగా, 25 న అన్నపూర్ణ దేవిగా 26 న మహాలక్ష్మి దేవిగా, 27 న లలితా త్రిపుర సుందరిగా, 28 న మహచండి దేవిగా, 29 న సరస్వతీ దేవిగా, 30 న దుర్గదేవిగా, అక్టోబర్ 1 న కాళికాదేవిగా, 2న రాజరాజేశ్వరి దేవిగా అమావారిని అలంకరణ చేయగా భక్తులకు దర్శనమిస్తారని స్వరూప తెలిపారు.ఆలయాకమిటి సభ్యులు, ట్రస్టి సభ్యులు ఉత్సవాల్లో పాలుపంచుంటారన్నారు.లలితసాహస్రణామ పారాయణం గావించిన సుహాసినిలు

## సంపాదకీయం

# దారితప్పుతున్న ఆత్మగౌరవ ఉద్యమం

భారతదేశంలో మొట్టమొదట విప్లవాత్మక సంస్కరణలకు బీజంవేసిన వ్యక్తి పెరియార్ ఇవి రామస్వామి. ఆయన గొప్ప రాజకీయవేత్త, ఆత్మగౌరవ ఉద్యమం వ్యవస్థాపకులు. ఈ ఏడాదికి పెరియార్ ప్రారంభించిన ఆత్మగౌరవ ఉద్యమానికి వందేళ్లవుతుంది. ఆ విప్లవ నాయకుని గురించి మాట్లాడుకోవాలంటే ఆధిపత్యం, అణచివేత, ఛాందస భావాలపై ఆత్మగౌరవ రణభేరి గురించే. ఈ ఉద్యమం తమిళనాడు ప్రజల సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవనంలో పెను మార్పులకు సృష్టించింది. దక్షిణ భారతదేశంలో ద్రావిడ ఉద్యమానికి ఆజ్యం పోసింది. వెనుకబడిన వర్గాలలో చైతన్యాన్ని రగిలించింది. ఈ సందర్భంగా వందేళ్ళ ఆత్మగౌరవ ఉద్యమ ప్రస్థానాన్ని సింహావలోకనం చేసుకోవాల్సిన సమయమిది. తమిళనాడులో 1925లో ఇవి రామస్వామి ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న కులవ్యవస్థ, బ్రాహ్మణ ఆధిపత్యం, సామాజిక అసమానతలపై సవాల్ విసిరారు. అనేక రూపాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను అంతమొందించడానికి కృషిచేశారు. పూజారులు లేకుండా ఆత్మగౌరవ వివాహాలు జరుపుతూ చట్టపరమైన గుర్తింపు ఇచ్చారు. భారతదేశంలో మొదటిసారిగా చట్టబద్ధంగా గుర్తించబడిన వివాహాలు ఇవే. అట్టడుగు వర్గాలకు కులాల మధ్య సమానత్వం, గౌరవాన్ని ప్రోత్సహించారు. హేతుబద్ధమైన ఆలోచనను ప్రోత్సహిస్తూ, గుడ్డి ఆచారాలను వ్యతిరేకిస్తూ శాస్త్రీయ దృక్పథానికి పెద్దపీట వేశారు. ఆయన సంస్కరణవాద, తార్కిక ఆలోచనలను వ్యాప్తి చేయడానికి 'కుడి అరసు' అనే తమిళ వారపత్రికను ప్రచురించారు. పెరియార్ సమానత్వాన్ని ప్రబోధించి, సామాజిక అసమానతలపై పోరాడిన జ్యోతిరావు ఫూలే, బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో గాఢంగా ప్రభావితమయ్యాడు. 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. తదనంతర కాలంలో కాంగ్రెస్ పెద్దలతో విభేదించి దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వమే ముఖ్యమని పోరాడారు. కేరళలో 1924–, 25లో అంటరానితనానికి వ్యతిరేకంగా, ఆలయ ప్రవేశ హక్కుల కోసం జరిగిన వైకోమ్ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆయన సామాజిక విప్లవపోరాటం తమిళనాడులో పెనుమార్పులను తీసుకువచ్చింది. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, విద్య మద్దతు వంటి ప్రగతిశీల సామాజిక విధానాలను పునాదిపడ్డది. ఇప్పటికీ తమిళనాడు ఉద్యమాలు, ప్రభుత్వ విధానాలు దేశరాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఆయన ఆత్మగౌరవ ఉద్యమ ప్రభావంతో లౌకిక, సమానత్వ భావాలు భారత రాజ్యాంగంలో చేర్చబడ్డాయి. ప్రశ్నించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం లాంటి అంశాలను ప్రాథమిక విధులలో అధికరణ 51ఎ(హెచ్)లో పొందుపరిచారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 42% బిసి రిజర్వేషన్లను తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ జరుగుతున్నది. పెరియార్ ఆత్మగౌరవ నినాదంతో ద్రావిడ కజగం అనే రాజకీయ సంస్థను ఏర్పాటు చేశాడు. దీన్నుంచే తమిళనాట రాజకీయ పార్టీలైన డిఎంకె, ఎఐఎడిఎంకె వంటివి పుట్టాయి. నేటికీ ఇవే అక్కడి రాజకీయాలను శాసిస్తూ ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి. పెరియార్ ఆత్మగౌరవ పునాదుల మీదనే దేశంలో అట్టడుగు వర్గాలనుంచి పలు రాజకీయ పార్టీలు, ఉద్యమ సంస్థలు వచ్చాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఆవిర్భవించిన పార్టీలు ఇందుకు నిదర్శనంగా నిలిచాయి. దేశంలో కులచైతన్యం, కులగణన, రాజకీయ డిమాండ్లు, రిజర్వేషన్స్ పెంపుపై చర్చ జరుగుతుంది. మరోవైపు కులాధిపత్య రాజకీయాల్లో వెనకబడిన వర్గాలు, మహిళల అవకాశాలకు దూరమవుతున్నారు. ఛాందస భావాలు, గుడ్డి నమ్మకాలు ప్రబలుతున్నాయి. ప్రశ్నించే వారిపై దాడి జరుగుతుంది. కుల, మతపరమైన అస్తిత్వ రాజకీయాలు మళ్లీ తలెత్తిన సందర్భంలో పెరియార్ ఉద్యమం ప్రబోధించిన భావాలు తిరిగి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో సెయింట్ ఆంటోనీ కళాశాలలో 'ఆత్మగౌరవ ఉద్యమం, దాని వారసత్వం' పై సదస్సు జరిగింది. పెరియార్ ఇవి రామస్వామి స్థాపించిన ఆత్మగౌరవ ఉద్యమం వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించారు. భారతదేశంలో ఇలాంటి ఆత్మాభిమాన ఉద్యమం గురించి చర్చ జరగకపోవడం గమనార్హం. నేటికీ మెజారిటీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలు అగ్రకుల రాజకీయ పార్టీల నీడలోనే బ్రతుకుతున్నారు. తమ విముక్తికి సంబంధం లేని పరధర్మంలో జీవిస్తున్నారు. ఇదెలా ఆత్మగౌరవమవుతుంది?. మనువాద భావజాలంపై ప్రతిఘటనే పెరియార్ ఉద్యమం . ఇదీ నిచ్చినమెట్ల కులవ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనం, మహిళల అణిచివేత వంటి వాటిపై ధిక్కార స్వరమే. ఇప్పటికీ వీటి ఛాయలు సమాజంలో పరోక్షంగా కొనసాగుతున్నాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే నేడు స్వధర్మాన్ని తెలుసుకొని రాజ్యాంగ ఆయుధాలతో స్వరాజ్యాన్ని నిర్మించుకోవాలి. అప్పుడే మెజారిటీ వర్గాలైన బిసి, ఎస్‌సి, ఎస్‌టిల సామాజిక ఆర్థిక, రాజకీయ సాధికారత సాధ్యమవుతుంది. పెరియార్ స్పష్టంగా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించి అట్టడుగు వర్గాల విముక్తికి కృషి చేశాడు. సామాజిక, సాంస్కృతిక, వైజ్ఞానిక చైతన్యంతో రాజ్యాధికారం కోసం పోరాటం చేశాడు. బహుజన రాజ్యాధికారాన్ని రుచి చూపించిన కాన్సీరాం సైతం పెరియార్‌ను ఉత్తర భారతదేశంలో పరిచయం చేసి ఆత్మగౌరవాన్ని ప్రబోధించాడు. ఇది పెరియార్ అనుచరులు అర్థం చేసుకోకపోవడం బాధాకరం. కావున ఇప్పటికైనా ఆ చీకటి పొరల నుంచి విద్యావంతులు బయటకు రావాలి. అప్పుడే పెరియార్ వందేళ్ళ ఆత్మగౌరవ పోరాటాన్ని అర్థం చేసుకున్నట్టు.

# తెలుగు చిత్ర సీమ రారాజులు






తెలుగు చిత్రసీమను దశాబ్దాల పాటు నిరాటంకంగా ఏలిన రాజులు ఇద్దరు. ఒకరు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రాముడు, మరొకరు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. చిత్ర సీమలో నటులుగా పోటీ పడినా, జీవితంలో సోదర భావంతో మెలిగిన ఇరువురూ తెలుగు ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. డాక్టర్ నందమూరి తారక రామారావు, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు... ఇద్దరూ ఇద్దరే. తెలుగు చిత్రరంగానికి రెండు కళ్లు. తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోలకు కొరతగా ఉన్న రోజుల్లో ప్రవేశించి, తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి చేరుకుని తెలుగు జాతి గర్వించదగ్గ చిత్రాలను ఇద్దరూ అందించారు. దశాబ్దాల తరబడి తెలుగు చిత్ర పరిశ్రమకు వీరిద్దరూ రథచక్రాలుగా నిలిచారు. తెలుగు చిత్రరథాన్ని తెలుగు గడ్డకు తరలించడానికి ఎంతో కృషి చేశారు. అంతేకాదు వీళ్లిద్దరూ తెలుగు చిత్ర పరిశ్రమకు క్రమశిక్షణ నేర్పారు. ఆరోగ్య విషయాలతో సహా అన్నింటా క్రమశిక్షణతో మెలిగారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గుర్తింపు, గౌరవం, హోదా, డబ్బు తెచ్చిపెట్టిన ఘనత వీరిద్దరిదే. 'స్టార్‌డమ్' అనే మాట ఈ మహానటుల కాలంలోనే తెలుగునాట ప్రవేశించింది. అయితే ఆ అగ్ర శ్రేణి కథా నాయకుల మధ్య కొన్ని పోలికలున్నాయి. ఇద్దరిలో కొన్ని సారూప్యాలు, మరికొన్ని వైరుధ్యాలు కూడా ఉన్నాయి. ఇద్దరూ హీరోలు కాకముందు స్టేజీ మీద స్త్రీ పాత్రలు పోషించారు. అక్కినేని 'హరిశ్చంద్ర'లో చంద్రమతి వేషం వేస్తే... 1940లో కాలేజిలో ఇంటర్ చదివే రోజుల్లో 'రాచమల్లు దౌత్యం' నాటకంలో నందమూరి నాగమ్మ వేషం వేశారు. 1932లో మాట నేర్చి, టాకీ చిత్రానికి శ్రీకారం చుట్టిన తెలుగు సినిమా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో నాగేశ్వరరావు చిత్రరంగం లోకి ప్రవేశించారు. ఆయన వచ్చిన ఏడేళ్ల అనంతరం రామారావు సినీ రంగ ప్రవేశం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు మొదటి చిత్రం 'ధర్మపత్ని'. ఎన్టీఆర్ తొలి సినిమా 'మనదేశం'. వీరు మొదటి చిత్రాల్లో గుర్తింపు పొందని పాత్రల్లో నటించారు. అంతేకాదు ఆ తర్వాత కొన్నేళ్లకు ఆరు నెలల తేడాతో హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. అక్కినేని అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేస్తే.. ఎన్టీఆర్ రామకృష్ణ హార్టికల్చరల్ సినీ స్టూడియోస్ స్థాపించారు. తెలుగు వెండి తెర స్వర్ణ యుగం తొలి దశాబ్ద కాలంలో విడుదల్కెన చిత్రాల సంఖ్యలో సగభాగం ఈ మహానటులు నటించిన చిత్రాలే ఉండటం గమనార్హం. మకుటం లేని మహారాజుల్లా అగ్ర నటులుగా కొనసాగిన వీరిద్దరూ ఎలాంటి భేషజాలకు పోకుండా పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాలు 14 సినిమాల్లో కలిసి నటించారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ ఇద్దరు అగ్రనటులు ఇన్ని సినిమాల్లో ఇన్ని బానర్స్‌లో కలిసి నటించలేదు. ఇది ఒక రికార్డు.

1950లో 'పల్లెటూరి పిల్ల'తో ప్రారంభించి, ఆ తరువాత సంసారం (1950), పరివర్తన (1954), మిస్సమ్మ (1955), తెనాలి రామకృష్ణ (1956), చరణదాసి (1956), మాయాబజార్ (1957), భూక్కైలాస్ (1958), రేచుక్క (అక్కినేని గెస్ట్.. 1954), గుండమ్మ కథ (1962), శ్రీకృష్ణార్జున యుద్ధం (1963), చాణక్య-చంద్రగుప్త (1977), రామకృష్ణులు (1978), చివరగా సత్యం-శివం (1981) చిత్రాల్లో వీళ్లిద్దరు కలిసి నటించారు. శ్రీకృష్ణార్జున యుద్ధం చిత్రం తరువాత దాదాపు 14 ఏళ్లపాటు ఈ అగ్రనటులిద్దరి మధ్య మాటలే లేక పోవడం గమనార్హం. మళ్లీ 1977లో విడుదల్కెన 'చాణక్య – చంద్రగుప్త' చిత్రంతో ఈ ఇద్దరు అగ్రనటులు కలిసి నటించారు. ఈ చిత్రాన్ని రామారావు ఆయన సొంత నిర్మాణ సంస్థ రామకృష్ణ సినీ స్టూడియోస్ బ్యానర్‌లో స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ చంద్రగుప్తుడుగా నటిస్తే.. అక్కినేని చాణక్యుడిగా నటించారు. తమిళ అగ్ర నటుడు శివాజీ గణేషన్ ఈ చిత్రంలో అలెగ్జాండర్ పాత్రలో నటించారు. చాణక్య చంద్రగుప్త తరువాత తన రెగ్యులర్ ప్రొడ్యూసర్ వి.బి.రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నాగేశ్వరరావు నిర్మించిన రామకృష్ణులు చిత్రంలో కలిసి నటించారు. ఎన్టీఆర్ పెద్ద అల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర రావు నిర్మాణంలో కే.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన సత్యం - శివం వీరిద్దరి కలయికలో వచ్చిన చివరి చిత్రం. తెలుగు చిత్ర పరిశ్రమను విస్తృతం చేయాలనే లక్ష్యంతో, ధ్యేయంతో కృషి చేసిన అక్కినేని, నందమూరి సేవలను ప్రేక్షకులే కాదు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. 1968 జనవరి 26న ఇద్దరినీ ఒకేసారి పద్మశ్రీ బిరుదుతో సత్కరించి, గౌరవించడం విశేషం. 1964లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నంది అవార్డులు ఈ ఇద్దరు అగ్ర నటులు నటించిన చిత్రాలకు దక్కడం విశేషం. ఈ అగ్ర నటులు ఇద్దరూ హిందీ సినిమాల్లో నటించారు. అక్కినేని 'సువర్ణ సుందరి' హిందీ రీమేక్‌లో నటిస్తే...ఎన్టీఆర్ 'చండీరాణి', 'నయా ఆద్మీ' సినిమాల్లో నటించారు. వీళ్లిద్దరు తమిళంలో కూడా తమ సత్తా చాటారు. ఏఎన్నార్, ఎన్టీఆర్ ఇద్దరూ కృష్ణా జిల్లా నుంచి వచ్చినవారే. అక్కినేనిది గుడివాడ తాలూకా వెంకట రాఘవపురం, రామారావుది నిమ్మకూరు. వీరిద్దరూ సినీ పరిశ్రమకు నట వారసులను అందించారు. ఈ రెండు కుటుంబాలకు చెందిన మూడో తరం నట వారసులు కూడా సినిమాల్లో తమదైన ప్రత్యేకతతో రాణిస్తుండటం విశేషం.ఎన్టీఆర్ తన అర్ధాంగి జ్ఞాపకార్థం బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించారు. అక్కినేని తన జీవిత భాగస్వామి పేరిట అన్నపూర్ణ స్టూడియో కట్టించారు. ఈ అగ్ర నటుల భార్యలు వీరిద్దరి కంటే ముందు కన్ను మూసారు. అక్కినేని కంటే ఏడాదిన్నర పెద్ద అయిన ఎన్టీఆర్ సినిమాల్లో రావడానికి పెద్దగా కష్టపడలేదు. వెయ్యి నూట పదహార్ల అడ్వాన్సుతో బి.ఏ.సుబ్బారావు సినిమాలో రామారావు హీరోగా బుక్ అయ్యారు. పాత్రల ఎంపికలో అక్కినేని ఆచితూచి అడుగులు వేస్తే..ఎన్టీఆర్ మాత్రం హీరోయిజం వున్న సినిమాలతో పాటు ప్రతి నాయక పాత్రలు తాగుబోతు, దివ్యాంగుల పాత్రలు వేయడానికి వెనకడుగు వేయలేదు. తన తన నట జీవితంలో ఏఎన్నార్ ఎపుడు కృష్ణుడి పాత్రని వేయలేదు. కానీ సిపాయి చిన్నయ్య చిత్రంలో ఓ పాటలో కృష్ణుడిగా కాసేపు అలా కనిపించారు. రాజకీయాల్లోకి ప్రవేశించి పార్టీ పెట్టాలనుకున్నప్పుడు అక్కినేనితో సంప్రదించి, ఆయనని కూడా రాజకీయాల్లోకి ఆహ్వానించారు రామారావు. తన ఆరోగ్య కారణాల వల్ల రాలేనని చెప్పి, తన అభినందనలు తెలియ జేసారు నాగేశ్వరరావు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎన్టీఆర్ పదవులు ఆఫర్ చేసినా...మన స్నేహం ముఖ్యమ్కెంది. ఈ పదవులు ఎందుకు బ్రదర్ అని చెప్పి సున్నితంగా తిరస్కరించారు అక్కినేని. ఇంతటి అనుబంధం కలిగిన వీరిద్దరి మధ్య అన్నపూర్ణ స్టూడియోస్‌కి సంబంధించిన ఏడెకరాల స్థలం విషయంలో మళ్లీ మనస్పర్థలు ఏర్పడి దాదాపు ఏడేళ్లు దూరమయ్యారు. అలా దూరం కావడానికీ, తిరిగి తామిద్దరం దగ్గర కావడానికీ కూడా రామారావే కారణమని అక్కినేని చెప్పేవారు. తెలుగు సినిమాకి స్టార్‌డమ్ నేర్పిన ఈ మహానటు లిద్దరూ తమ మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ ఏనాడూ బహిరంగంగా ఒకరినొకరు నిందించు కోలేదు. చివరగా వీరిద్దరు ఒకే నెల (జనవరి)లో కన్నుమూసారు.

# నేపాల్ నిరసనలు ఓ వార్నింగ్ బెల్!



ఇటీవల నేపాల్‌లో చెలరేగిన ఉద్రిక్తతలు ప్రజాస్వామ్య దేశాలకు ఒక వార్నింగ్ బెల్. శ్రీలంక, బంగ్లాదేశ్ తర్వాత ఇప్పుడు నేపాల్ అదే దారిలో పయనిస్తోంది. ప్రజాస్వామ్యం పేరు మీద ప్రజలకు న్యాయమైన, సమానతతో కూడిన జీవితాలను అందించలేనప్పుడు ఒక్కసారి పరిస్థితులు ఎంత దారుణంగా మారిపోతాయో.. ఈ దేశాల సంఘటనలు రుజువు చేస్తున్నాయి. చరిత్ర నుండి ప్రభుత్వాలు పాఠాలు నేర్చుకోవడం మరిచిపోతాయి. సాధారణ ప్రజల బలాలను తక్కువ అంచనా వేస్తాయి. తమకున్న పోలీసు, మిలిటరీ శక్తితో ఎలాంటి ఉద్యమాలనైనా నిరసనలనైనా అణచివేయ గలమని ధీమాతో ఉంటాయి.. అయితే పరిస్థితులు తాము రాసుకున్న సిలబస్‌కి భిన్నంగా కూడా ఉంటాయని, ప్రజలు అసంతృప్తికీ, కోపానికీ గురయ్యేటప్పుడు తమ విలాసవంతమైన భవనాలు ఎలా పేక మేడల్లాగా కూలిపోతాయో.. ఈరోజు నేపాల్ సంఘటనలు మరోసారి రుజువు చేస్తున్నాయి. నేపాల్ ఉద్రిక్తతలకు ప్రత్యక్ష కారణం సోషల్ మీడియా నిషేధం అని తెలుస్తుంది. సోషల్ మీడియా అనేది నేడు వినోదం పాత్ర నుండి బయటకు వచ్చి ప్రజలకు ఉపాధిని అందించే ఒక సాధనంగా కూడా మారింది. దాంతో పాటు ఏ దేశ పౌరుడికైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరచుకోవడానికి ఒక స్పేస్ అందించింది. ఇంతకుముందు లేని ఒక కొత్త రకమైన వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించింది. సోషల్ మీడియాను నిషేధించడం అంటే మనిషికి బతకడానికి వర్చువల్ నేల లేకుండా చేయడమే. ప్రాథమిక హక్కుల్నీ, మాట్లాడే హక్కునీ, జీవించే హక్కునీ, అవతలి ప్రపంచంతో కమ్యూనికేట్ చేయగలిగే హక్కునీ పూర్తిగా తెంచెయ్యడమే. ఏ దేశంలో అయినా సరే ఈ రకమైన చర్య చాలా విపత్కర పరిణామాలను తీసుకురావడం సర్వసాధారణం. దాంతో పాటు ఇప్పటికే నేపాల్ 20 శాతం నిరుద్యోగంతో సతమతమవుతోంది. యువత నేపాల్‌ని విడిచి ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్లాల్సి వస్తోంది. రాజరిక వ్యవస్థ అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది వేసి, తర్వాత రాజ్యాంగం రాసుకుని ఒక న్యాయమైన జీవితాన్ని ప్రజలకు అందించాలని అనుకున్నారు. తర్వాత వచ్చిన రాజకీయ నాయకులు, మంత్రులు రాసుకున్న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజలకు న్యాయమైన జీవితాన్ని అందించకుండా విలాస వంతమైన జీవితాల్లో మునిగి పోవడం అక్కడి ప్రజలు చూస్తు న్నారు. కమ్యూనిస్టు, మావోయిస్టు సిద్ధాంతాలను అలవర్చుకున్న నాయకుల మీద కూడా ప్రజలకు విశ్వాసం లేదని తెలుస్తోంది. మనదేశంలో బడా కార్పొరేట్లు తమ పిల్లల వివాహాలను ఎంత పటాటోపంతో విలాసవంతంగా నిర్వహించారో గతంలో చూశాం. అక్కడ మంత్రులూ, నాయకు లూ, వారి కుటుంబాలూ ఇదే విలాసాలతో జీవించడం, అవి సోషల్ మీడియాలో కనిపించడం అక్కడ ప్రజలను మండి స్తూనే ఉంది. ఏ దేశాల్లో అయినా సరే ఒక ప్రత్యేక వర్గం విపరీతమైన విలాసాలు అనుభవిస్తూ, మరో మెజారిటీ వర్గం ఎల్లప్పుడూ కష్టాల కడలిలో పయనిస్తున్నప్పుడు ఆ దేశాల్లో అసంతృప్తి ఒక్కోసారి ఇలానే లావాలా పొంగుతుంది. నేపాల్ చరిత్రను చూస్తే కమ్యూనిస్టు మావోయిస్టు భావ జాలం కూడా ఈ నాయకులలో మిళితమై ఉంది. మరి అలాంటప్పుడు నాయకుల జీవనశైలి నిజంగానే బూర్జువా పంథాలో పడిందా అనేది ఇంకా అధ్యయనం చేయాల్సి ఉంది.

అయితే ఈ ఉద్రిక్తతలు నేపాల్‌లో ఒక మంచి మార్పుకు దారి తీస్తాయని ఆశ పడలేం. సుప్రీంకోర్టు మాజీ న్యాయాధీశురాలు సుశీల కర్కీ తాత్కాలికంగా దేశ ప్రధానిగా ఎన్ను కోవడం జరిగినప్పటికీ కూడా ఇంకా ఎంతో మార్పు జరగాల్సిన అవసరం ఉంది. జెన్ జెడ్ యువత ఆరంభించిన ఈ ఉద్రిక్తతల వెనుక సరైన నాయకత్వం, ప్రణాళిక లేదు. కేవలం రాజకీయ నాయకుల మీద కోపంతో చేసే విప్లవాలు శాశ్వతంగా విజయవంతం కావు. ఆఫీసులను ధ్వంసం చేయడం, పార్లమెంటుకి, సుప్రీంకోర్టుకీ నిప్పు పెట్టడం, అవసరమైన కాగితాలను తగలబెట్టడం ఇదంతా కూడా నేపాల్‌కు భవిష్యత్తులో మరో మంచి జీవితం లభిస్తుందని ఆశ కనుచూపు మేరలో కనిపించడం లేదు. అనుభవం, రాజకీయ చైతన్యం, ప్రగతిశీల భావాల ప్రభావం లేని యువత ఆరంభించిన ఈ ఉద్యమం ఒక ప్రత్యేక ప్రణాళిక ఉన్న ఉద్యమం కాదు. వ్యవస్థ మీద ఆవేశంతో మాత్రమే కొనసాగిన ఉద్యమం చాలా వేగంగానే చల్లారిపోతుంది. నేపాల్ ప్రజలకు ఇప్పుడు కొత్త రకం సమస్యలు కూడా ఉన్నాయి. ఇదే అదనుగా సైన్యం నేపాల్‌ని తన ఆధీనంలోకి తీసుకునే పరిస్థితి రాకుండా జాగ్రత్త పడాలి. అలా కాకపోతే మయన్మార్ లాంటి పరిస్థితి నేపాల్‌కి పడుతుంది. అలానే రాజరిక వ్యవస్థ నిశ్శబ్దంగా చాప కింద నీరులాగా రాకుండా జాగ్రత్త పడాలి. అలానే కనీసం తాము రాసుకున్న రాజ్యాంగానికి కట్టుబడి పరిపాలన చేయగలిగే ప్రభుత్వాల అవసరం వీరికి ఉంది. ఉద్యమాలు హింసాత్మకంగా మారినంత మాత్రాన ఫలితాలు ప్రజా సమూహాలకు దొరికే పరిస్థితిలో ఉండకపోవచ్చు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణం ఒకే రకంగా ఉన్నప్పుడు అందులో మనుషులు అటు ఇటు మారతారు. మరలా అలాంటి నాయకుల చేతుల్లోకి నేపాల్ వెళ్లిపోయే రిస్క్ లేకపోలేదు. ప్రస్తుతం ఇలాటి జెన్ జెడ్‌లో కావాల్సింది ఆవేశం కాదు చైతన్యం. పౌరులు సరైన చైతన్యాన్ని అందుకొని తమ వర్గానికి ఏమి కావాలో స్పష్టంగా ప్రశ్నించగలిగే స్థాయికి వెళ్లేటప్పుడు వ్యవస్థలను కదిలించగలరు. అది దీర్ఘకాల ప్రణాళిక ద్వారా చేయాల్సిన పని. రెండు మూడు రోజుల్లో చేసే పనులు కావు ఇవి. కాబట్టి నేపాల్‌కి సరైన, న్యాయమైన జీవితం ఆయా ప్రజలకు కావాలీ అంటే ఈ రకమైన విధ్వంసం అలాంటి ప్రభుత్వాలను అందిస్తుందని ఆశ కనిపించడం లేదు.

# ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీ

-మొదటిపేజీ తరువాయి

ప్రజలు సామాజికంగా బహిష్కరించారు.. కవిత వ్యవహారం అంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని సీఎం వ్యాఖ్యానించారు. "ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు. కుటుంబ వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం? కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారు. 2014-19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరు. ఉద్యమం పేరుతో ఆయన కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారు.. అది ఊరికే పోదు. హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేటీఆర్ కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారు. 'ఎల్ అండ్ టీ'తో ఒప్పందం చేసుకుంటేనే అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. కేంద్రంలో ఉన్న కిషన్‌రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారు. కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పదే పదే డిమాండ్ చేశారు. అలా చేస్తే.. 48 గంటల్లోనే ఈ కేసు విచారణ చేపట్టేలా చూస్తానని అన్నారు. సీబీఐకి ఇచ్చి ఇన్ని రోజులైంది.. కిషన్‌రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదు. సీబీఐ దర్యాప్తును ఆపాలని కేటీఆర్ చెప్పారు కాబట్టే.. కిషన్‌రెడ్డి అమలు చేశారు. కేటీఆర్, కిషన్‌రెడ్డి మధ్య అంతటి అవినాభావ సంబంధం ఉంది" అని సీఎం అన్నారు.

**నా మాటలతో లోకేశ్‌కు ఎలాంటి సంబంధం లేదు**

తాను ఒక సీఎంగా ఏపీ సీఎం చంద్రబాబును కలిశానని




రేవంత్‌రెడ్డి అన్నారు. "చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు. నేను అన్న మాటలతో లోకేశ్‌కు ఎలాంటి సంబంధం లేదు. లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆర్ చెప్పాలి. లోకేశ్ తమ్ముడిలాంటి వాడని కేటీఆర్ అంటున్నారు. తమ్ముడిలాంటి వాడైతే కష్ట కాలంలో అన్నలా ఎందుకు వ్యవహరించలేదు? చంద్రబాబును జైల్లో పెడితే హైదరాబాద్ రోడ్లపైకి జనం వచ్చారు. ఆ జనాన్ని కేటీఆర్ ఎందుకు కొట్టించారు?" అని ప్రశ్నించారు.

**హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం: రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు చెప్పారు. "హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్‌ఆర్‌ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

# మన హైస్కూల్లో రేవంత్ ఫెయిల్

-మొదటిపేజీ తరువాయి

ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వనగరంగా మార్చిన బీఆర్‌ఎస్‌ను అన్ని స్థానాల్లో గెలిపించారు. ప్రత్యర్థులు ఎంత దుష్ప్రచారం చేసినా జూబ్లీహిల్స్‌లో మూడోసారి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారు. మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ఆయన సతీమణి సునీతమ్మ మీ ముందుకు వచ్చింది. అందరూ ఆమెను ఆశీర్వదించండి అని ప్రజలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నాడు. మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమే. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు. హైదరాబాద్ లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుంది. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు.

ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ పోదు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోదు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు



అవుతుంది. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

కేసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్‌ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫెయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

**జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో కాంగ్రెస్‌కు సురుకు పెట్టాలి**

420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్‌ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# లేని రోగం ఉందని తప్పుడు నివేదిక.. ఆస్పత్రిపై కేసు

**హైదరాబాద్ :** ఇటీవలి కాలంలో ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రజల్లో భయం పెరుగుతోంది. కర్ఖానాలోని సౌమ్య ఆసుపత్రి వైద్యులు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ లేనప్పటికీ తప్పుడు నివేదిక ఇచ్చిన ఘటన చర్చనీయాంశమైంది. ల్యాబ్ రిపోర్టులు, డయాగ్నస్టిక్ ఫలితాలను తారుమారు చేసి రోగులను మోసం చేస్తున్నట్టు ఆరోపణలు రావడం కొత్త కాదు. ప్రతి జిల్లా డీఎంహెచ్ఓ తనిఖీలు లేకపోవడం, నియంత్రణ లోపించడం వల్ల ఇలాంటి దుర్వినియోగాలు పెరుగుతున్నాయి. అయితే ల్యాబ్ రిపోర్ట్స్ పై అనుమానం ఉంటే.. రెండో అభిప్రాయం తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం కాపాడుకోవడానికే ప్రజలు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. కానీ.. నేటి వాస్తవం మాత్రం భిన్నంగా ఉంది. ఆసుపత్రి తలుపు తట్టాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు వైద్యుడు అంటే విశ్వాసానికి ప్రతీకగా భావించేవారు. కానీ ఇప్పుడు ఏ డాక్టర్‌ను విశ్వసించాలో.. ఏ ల్యాబ్ నివేదికను నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా ఓ ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ కర్ఖానాలోని సౌమ్య ఆసుపత్రిలో చోటు చేసుకున్న సంఘటన ఈ భయాన్ని మరింత పెంచింది. ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ ఉందని తప్పుడు నివేదిక ఇవ్వడం ద్వారా.. ఆమెను అనవసరంగా చికిత్సలు చేయించుకునేలా మోసం చేసినట్లు వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి ఆ మహిళకు అలాంటి వ్యాధి లేకపోయినా.. భయం సృష్టించి డబ్బు లాగేయడం లక్ష్యంగా చేసుకున్నారు. ఈ మోసం బయటపడటంతో ప్రజలలో ఉన్న అనుమానాలు మరింతగా పెరిగాయి. 2022లో ఓ మహిళ తన ఎడమ రొమ్ములోని చిన్న ట్యూమర్‌కు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో పరీక్షలు, నివేదికలు ఆ గడ్డ క్యాన్సర్ కాదని నిర్ధారించాయి. కేవలం సాధారణ చెక్ అప్స్‌కు మాత్రమే రావాలని వైద్యులు సూచించారు. అయితే.. 2024 సెప్టెంబర్‌లో ఆమె చెకప్‌కు వెళ్లినప్పుడు.. వైద్యులు ఆమె అనుమతి లేకుండా ఎడమ రొమ్ముకు బదులుగా కుడి రొమ్ముపై బయాప్సీ చేశారని ఆరోపించారు. ఈ క్రమంలో.. అక్టోబర్ 3, 2024న జారీ అయిన బయాప్సీ రిపోర్టులో ఆమె వయసు 54 ఏళ్ల స్థానంలో 74 ఏళ్లుగా తప్పుగా నమోదు చేశారు. అక్టోబర్ 10న వచ్చిన మరో రిపోర్టులో ఆమెకు గతంలో క్యాన్సర్ చరిత్ర ఉందని తప్పుడు సమాచారం ఇచ్చారు. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా.. వైద్యులు పెన్‌తో ఆ తప్పును సరిచేశారు. వైద్యులు ఇచ్చిన తప్పుడు నివేదికలను నమ్మి.. ఆమె వెంటనే శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు అనుమానం రావడంతో.. బయాప్సీ స్లైడ్లు, టిష్యూ బ్లాక్‌ను స్వతంత్రంగా పరీక్ష చేయించారు. ఎయిమ్స్ బిబినగర్‌కు చెందిన డా. మహేంద్ర పరగే ఇచ్చిన నివేదికలో బయాప్సీ స్లైడ్, టిష్యూ బ్లాక్ మధ్య పొంతన లేదని.. అవి మార్చబడ్డాయని స్పష్టమైంది. ఆసుపత్రి సిబ్బంది ల్యాబ్ రిపోర్ట్‌లను తారుమారు చేసి.. తప్పుడు క్యాన్సర్ నిర్ధారణతో శస్త్రచికిత్స చేశారని ఆమె ఆరోపించారు. దీనివల్ల రూ. 1,00,000 ఖర్చు చేశానని.. అంతే కాకుండా.. శారీరక, మానసిక, ఆర్థిక నష్టాలను చవిచూశారని పోలీసులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆసుపత్రి వైద్యులపై భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు కొత్తవేమి కావు. అనేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో డయాగ్నస్టిక్ రిపోర్టులు తారుమారు చేయడం, అవసరం లేని పరీక్షలు చేయించడం, రోగులను భయపెట్టడం వంటి చర్యలు సాధారణమైపోయాయి. ల్యాబ్‌లు, ఫార్మసీలు, ఆసుపత్రులు కలిసి ఒక మాఫియాగా మారి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నాయి. రోగి ఆరోగ్యం కన్నా వసూళ్లే ముఖ్యమని అనిపించే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఈ పరిస్థితి సినీ సన్నివేశాలను గుర్తు చేస్తోంది. చిరంజీవి నటించిన ఠాగూర్ చిత్రంలో ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా ఆసుపత్రి డాక్టర్స్ అతనికి చికిత్స చేసినట్లు నటించి, చివరికి చనిపోయాడని ప్రకటించి డబ్బు వసూలు చేసే సన్నివేశం ఉంది. ఆ సీన్ అప్పట్లో అతిశయోక్తిగా అనిపించినా.. ఇప్పుడు అది నిత్యజీవితంలో నిజమవుతోందనే అనిపిస్తోంది. ప్రతి జిల్లా పరిధిలో ఆసుపత్రుల తనిఖీలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ జిల్లాలో 15 క్లస్టర్లు ఉన్నప్పటికీ.. పర్యవేక్షణ సరిగ్గా జరగకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. వైద్యులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ రకమైన మోసాలు ఆగడం లేదు.

నిపుణులు చెబుతున్నట్లుగా.. ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మసీలు, ల్యాబ్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ సంస్థ ఏర్పాటు చేయకపోతే ఈ మాఫియాను ఆపడం అసాధ్యం. అక్రమ ల్యాబ్‌లు, నకిలీ రిపోర్టులు, ఫార్మసీ కాంట్రాక్టర్లను అరికట్టడానికి ప్రభుత్వం కొత్త బృందాలను ఏర్పాటు చేసి, తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు విధించాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మీరు పరీక్షలు చేయించుకున్న తర్వాత వాటిపై మీకు ఏదైనా అనుమానం వస్తే.. రెండవ అభిప్రాయానికి వెళ్లడం ఎంతైన సురక్షితం. దీనికి ఒక ఉదాహరణ.. హైదరాబాద్‌లో ఓ తండ్రి తన కుమార్తె కంటి పరీక్ష కోసం మొదట ఒక ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ రిపోర్ట్స్ పై అనుమానం రావడంతో మరో ఆసుపత్రికి వెళ్లాడు.. అక్కడ నుంచి మరో ఆసుపత్రికి ఇలా మొత్తం మూడు ఆసుపత్రులకు వెళ్లగా.. మూడు రిపోర్ట్‌లు కూడా వేర్వేరుగా రావడం విశేషం. వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది ఈ ఘటన. ఇలా ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం దెబ్బతింటే.. అది సమాజానికే ప్రమాదం. నిజాయితీగా సేవలు అందించే వైద్యులు ఉన్నప్పటికీ.. కొంతమంది దురాశతో మొత్తం వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తున్నారు. ఆసుపత్రులు వాణిజ్య కేంద్రాలుగా మారకూడదు. ప్రభుత్వం పర్యవేక్షణ కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది.

## సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు!

-మొదటిపేజీ తరువాయి

రూ.లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే సీబీఐకి రేవంత్ సర్కార్ అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది ఈ కమిషన్. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## కేసీఆర్‌ది చాణుక్య వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

వచ్చే వ్యూహం రూపొందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన అసంతృప్తి, ఇరిగేషన్ సమస్యలు, ఆర్థిక సంక్షోభాలు ? ఇవన్నీ కేసీఆర్ దీర్ఘకాలిక ఆలోచనలో భాగమే. 2023 ఎన్నికల ఓటమి తర్వాత, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోకి వెళ్లిపోయారు. ఇది కేవలం ఆరోగ్య సమస్యలు లేదా డిమోరలైజేషన్ కాదు ? ఇది ఒక ఆచరణాత్మక మౌనం. రేవంత్ రెడ్డి 'స్వయం నిర్బంధన' అని ఎగతాళి చేసినప్పటికీ, ఈ దూరం వారికి ప్రభుత్వ చర్యలను దగ్గరగా పరిశీలించే అవకాశాన్ని ఇచ్చింది. ఫలితంగా, కాంగ్రెస్ పాలనలోని లోపాలు ? రైతుల రుణమాఫీలో ఆలస్యం, రైతు బంధు చెల్లింపుల ఆలస్యం, హైడ్రా ద్వారా రియల్ ఎస్టేట్‌లో క్షీణత ? ఇవన్నీ బీఆర్‌ఎస్‌కు ఆయుధాలుగా మారాయి. ఈ మౌనం, పార్టీ క్యాడర్‌లో ఆందోళన కలిగించినప్పటికీ, కేసీఆర్‌కు 'తెలంగాణ బాపూ' ఇమేజ్‌ను పునరుద్ధరించే సమయాన్ని ఇచ్చింది. ఇటీవలి పోల్స్‌లో కూడా, ప్రజలు కేసీఆర్‌ను 'ఫామ్‌హౌస్' కంటే 'పబ్లిక్ గవర్నెన్స్'కు ప్రిఫర్ చేశారు, ఇది కాంగ్రెస్ స్వయం?పోల్‌లో కూడా స్పష్టంగా కనిపించింది. బీఆర్‌ఎస్ పునరుద్ధరణకు కేసీఆర్ రూపొందించిన ప్లాన్, గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రారంభమై, రాష్ట్రవ్యాప్త చర్చలతో ముగుస్తోంది. 2025 ఫిబ్రవరిలో పార్టీ సిల్వర్ జూబిలీ జరుపుతూ, వారు మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభించారు, ఇది కేవలం సంఖ్యలు పెంచడం కాదు ? ప్రజల అసంతృప్తిని రాజకీయ ఊపందుకునేందుకు ఉద్దేశించినది. రైతు ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ల సమస్యలు, విద్యార్థుల అభ్యంతరాలు ? ఇవి పార్టీ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా మారాయి. కేసీఆర్, 'కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాధపడుతున్నారు, మేము వారి పక్షంలో నిలుస్తాం' అని ప్రకటించారు. కేటీఆర్, 'మా తండ్రి సరైన సమయంలో రావడం తెలుసు' అని చెప్పడం, వారి కుటుంబ వ్యూహాన్ని సూచిస్తుంది ? కేసీఆర్ లీడర్‌షిప్‌లో, కేటీఆర్ యువతను టార్గెట్ చేస్తూ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఇటీవలి డెఫెక్షన్లు (ఎమ్ఎల్ఏలు కాంగ్రెస్‌లోకి వెళ్లడం) కూడా బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా మారవచ్చు ? బై?ఎలక్షన్లు జరిగితే, ప్రజలు 'కాంగ్రెస్ లేదా బీఆర్‌ఎస్' మధ్య ఎంపిక చేస్తారని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ వ్యూహంలో కీలకం, కాంగ్రెస్ పాలనలోని లోపాలను హైలైట్ చేయడం. 420 ప్రామిస్‌లలో చాలా ఇంకా అమలు కాలేదు ? రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు అసంతృప్తితో ముందుకు వస్తున్నారు. కలేశ్వరం ప్రాజెక్ట్ పంపులు ఆఫ్ చేయడం, యూరియా కొరత వంటి సమస్యలను ఎత్తి చూపారు. ఇది మాత్రమే కాదు, బీజేపీతో 'టాకిట్ అండర్‌స్టాండింగ్' ఆరోపణలను ఎదుర్కొని, వారిని 'అంటీ?తెలంగాణ'గా చిత్రీకరిస్తున్నారు. ఫలితంగా, అంటీ?ఇంకంబెన్సీ పెరుగుతోంది ? రియల్ ఎస్టేట్ క్షీణత, కన్‌స్ట్రక్షన్ ఆగిపోవడం వంటివి ప్రజల్లో కోపాన్ని మరింత పెంచుతున్నాయి. కేసీఆర్ ఈ అసంతృప్తిని ప్రజా ఉద్యమంగా మలిచి, 2026?28 మధ్య తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు.

## సిద్ధిపేటకు బై పాస్...




**మెదక్ :** మెదక్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య అనేది రోజురోజుకూ పెరిగిపోతోంది. రెండు జాతీయ రహదారులు పట్టణం గుండా వెళ్తుండటం.. బైపాస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీని కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా.. ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా వాసులకు శుభవార్త చెప్పింది. బైపాస్ రహదారి నిర్మాణం కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. దీంతో త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. మెదక్ పట్టణం గుండా రెండు జాతీయ రహదారులు (నేషనల్ హైవేలు) దూసుకుపోతున్నప్పటికీ.. ఇప్పటికీ బైపాస్ లేకపోవడం స్థానికులకు, వాహనదారులకు పెద్ద సవాల్‌గా మారింది. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఒకే దారిని వాడుతుండటంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగింది. దీనితో పాటు ప్రమాదాలు పెరిగి, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. బైపాస్ రహదారి అవసరాన్ని గుర్తించి... ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. ఇది అమల్లోకి వస్తే.. నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, వాహనదారుల ప్రయాణం సులభమవుతుంది. మెదక్ పట్టణానికి బైపాస్ అవసరం కొత్త విషయం కాదు. 15 ఏళ్ల క్రితమే ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు. 2014లో సర్వే చేసినా.. పనులు ముందుకు జరగలేదు. ప్రస్తుతం గండిమైసమ్మ నుంచి మెదక్ వరకు 765డి నేషనల్ హైవే పూర్తయింది. మెదక్ మీదుగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి వరకు పనులు జరుగుతున్నాయి. అయితే సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల శివారు నుంచి కొల్చారం వరకు అటవీప్రాంతం కారణంగా విస్తరణ ఆగిపోయింది. ఈ నేపథ్యంలోనే బైపాస్ నిర్మాణం అవసరమని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ డీపీఆర్ ద్వారా తేల్చనుంది. మక్తభూపతిపూర్ నుంచి నర్సిఖేడ్ శివారు మీదుగా తీన్ నంబర్ చౌరస్తా వరకు పూర్వం ప్రతిపాదించిన మార్గాన్నే తీసుకుంటారా, లేక కొత్త మార్గాన్ని ఎంచుకుంటారా అన్నది నివేదికలో స్పష్టమవుతుంది. మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత.. రాకపోకలు మరింత పెరిగాయి. సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ దిశగా వెళ్లే వాహనాలు అన్నీ ఒకే రహదారిపై నడుస్తుండటంతో రద్దీ తగ్గించడం కష్టంగా మారింది. రాందాస్ చౌరస్తా మీదుగా వాహనాల రద్దీ ఎక్కువ కావడం వల్ల ఎప్పటికప్పుడు సిగ్నల్ ట్రాఫిక్ ఆగిపోతోంది. అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదాలు లేదా వాహనాలు చెడిపోతే ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తోంది. మెదక్ పట్టణ జనాభా 70 వేలకుపైగా ఉంది. రోజుకు సుమారు 10 వేల వాహనాలు పట్టణంలోనుండి ప్రయాణిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో బైపాస్ రహదారి నిర్మాణం అత్యవసరమని ప్రజలు భావిస్తున్నారు. బై పాస్ రోడ్డు త్వరగా పూర్తి అయితే.. స్థానికులకు ఊరట లభించడంతో పాటు వాణిజ్య, రవాణా రంగాలకు ఊతమివ్వనుంది.

# నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ



**న్యూఢిల్లీ :** సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై భారీగా సుంకాల విధింపు వేళ ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెల అక్టోబర్‌లో మలేషియాలో జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. ఈ సందర్భంగా ఇద్దరు నేతల మధ్య ముఖాముఖి సమావేశం జరిగే అవకాశం ఉంది. అయితే ఈ నెల చివర్లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (జఔఉం) సమావేశానికి ప్రధాని మోదీ హాజరు కావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.అయితే, మలేషియాలో ట్రంప్-మోదీ సమావేశం గురించి ఇప్పటివరకు అధికారిక చర్చలు జరగలేదు. అంతేకాకుండా, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ఇద్దరు నాయకుల హాజరును ఇటు భారత్ అటు అమెరికా అధికారికంగా ప్రకటించలేదు. అయినప్పటికీ, ప్రధానమంత్రి మోదీ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈసారి కూడా ఆయన పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంది. ఇంతలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శిస్తారని మలేషియా ప్రధానమంత్రి దాతుక్ సెరి అన్వర్ ఇబ్రహీం ధృవీకరించారు. "అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శించి 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ఫోన్ చేశారు" అని అమ్ బ్యాంక్ గ్రూప్ స్వర్ణోత్సవ వేడుకల్లో మలేషియా ప్రధాని అన్వర్ అన్నారు.ఈ శిఖరాగ్ర సమావేశానికి చైనా ప్రధాన మంత్రి లీ కెకియాంగ్ కూడా హాజరవుతారు. ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం (అక్టోబర్ 26-28) సందర్భంగా మోదీ, ట్రంప్ కలుసుకుంటే, నవంబర్‌లో భారతదేశంలో జరగనున్న క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సమావేశానికి సన్నద్ధం కావడంలో అది కీలకం కావచ్చు. క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ట్రంప్ భారతదేశాన్ని కూడా సందర్శించవచ్చని భావిస్తున్నారు. ప్రధాని మోదీ, డోనాల్డ్ ట్రంప్ ఎప్పుడు, ఎక్కడ కలుసుకుంటారు? దీపావళి నాడు ఈ ఇద్దరు స్నేహితులు కలుస్తారా? అన్నదీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.ఇటీవల భారతదేశంలో నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్, అధ్యక్షుడు ట్రంప్ క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి, ముఖ్య నాయకుల సమావేశానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అయితే, ఆయన ఎటువంటి తేదీలను నిర్ధారించలేదు. గతంలో, జూన్ 17న జరిగిన ఫోన్ సంభాషణలో, ట్రంప్ భారతదేశాన్ని సందర్శించాలన్న ప్రధాని మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు. ప్రస్తుతం, ట్రంప్ ప్రయాణ ప్రణాళికలకు సంబంధించి భారతదేశానికి వాషింగ్టన్ నుండి ఎటువంటి అధికారిక సూచనలు అందలేదు. ఇప్పుడు అందరి దృష్టి మలేషియాలో జరిగే ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై ఉంది. ఇక్కడ ట్రంప్-మోదీ మధ్య సమావేశం ప్రపంచ దౌత్యానికి ప్రధాన సంకేతంగా మారబోతుంది.

# భారత్ దాడి నిజమే



**లాహోర్ :** పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థల గుట్టు ఒక్కొక్కటిగా రట్టవుతోంది. కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడించగా, తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు వచ్చింది. భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం సృష్టిస్తోంది. ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పడింది.సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక వీడియోలో, లష్కరే కమాండర్ ఖాసిం పాకిస్థాన్‌లోని మురిద్కేలో నిర్మాణంలో ఉన్న ఒక ప్రదేశం ముందు నిలబడి మాట్లాడాడు. "భారత్ జరిపిన దాడిలో ధ్వంసమైన మర్కజ్ తైబా శిథిలాలపై నేను నిలబడి ఉన్నాను. దీని పునర్నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోంది. దేవుడి దయతో, ఈ మసీదును మునుపటి కంటే పెద్దదిగా నిర్మిస్తాం" అని పేర్కొన్నాడు. గతంలో ఈ స్థావరంలో ఎందరో ముజాహిదీన్లు, తలబాలు శిక్షణ పొంది విజయం సాధించారని కూడా ఖాసిం అంగీకరించాడు.ఈ ఏడాది మే 7న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పౌరులను హతమార్చిన ఘటనకు ప్రతీకారంగా, భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఏకకాలంలో దాడులు జరిపింది. ఇందులో భాగంగానే మురిద్కేలోని లష్కరే ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. అయితే, ఆ భవనాన్ని ఉగ్రవాద సంస్థ ఇకపై ఉపయోగించడం లేదని పాకిస్థాన్ బుకాయించే ప్రయత్నం చేసింది.మరో వీడియోలో లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరి మాట్లాడుతూ మురిద్కే స్థావరం పునర్నిర్మాణానికి పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం నిధులు సమకూరుస్తున్నాయని చెప్పడం గమనార్హం. ఈ వాదనలకు బలం చేకూరుస్తూ లష్కరే తన ప్రధాన కార్యాలయాన్ని రహస్యంగా పునర్నిర్మిస్తోందని భారత నిఘా వర్గాలు కూడా ధ్రువీకరించాయి. 2026 ఫిబ్రవరి 5న (కశ్మీర్ సాలిడారిటీ డే) ఈ కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.గతంలో జైషే మహమ్మద్ కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ కూడా ఇలాగే ఒక వీడియోలో మాట్లాడుతూ బహావల్‌పూర్‌పై జరిగిన దాడుల్లో జేఈఎం చీఫ్ మసూద్ అజార్ కుటుంబం 'ఛిన్నాభిన్నమైంది' అని అంగీకరించాడు. ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన వారి అంత్యక్రియలకు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వయంగా జనరల్స్‌ను పంపారని కూడా అతను తెలిపాడు. ఇలా ఉగ్రవాదులే స్వయంగా నిజాలు బయటపెడు తుండటంతో, ఉగ్రవాదానికి అండగా నిలుస్తున్న పాకిస్థాన్ వైఖరి మరోసారి బహిర్గతమైంది.

# అమెరికాలో మాంద్యం ముప్పు



**న్యూయార్క్ :** అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరుగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం-చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు.ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు. "ప్రమాదరహిత మార్గాలు లేవు . ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు" అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ట ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు.అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు గురువారం తెలిపారు. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది.వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు."ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు.మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈూఓఅ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్సరంలో మరో 2 కోతలను సూచిస్తుంది.ఈ సంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాల కారణంగా ధరలు స్వల్పకాలంలో పెరుగుతాయని మాత్రమే కాకుండా, ద్రవ్యోల్బణం 2 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7 సంవత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.

## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే




ఇంటర్నెట్ డెస్క్: అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరాన్ని మళ్లీ స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా చైనా స్పందించింది. బాగ్రాంలో అమెరికా మళ్లీ పాగా వేసే నిర్ణయాన్ని అఫ్గాన్ ప్రజలకు వదిలేయాలని అభిప్రాయపడింది. వారి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పేర్కొంది. "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది. అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు. ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనలో భాగంగా ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ అనంతరం మాట్లాడిన డొనాల్డ్ ట్రంప్.. అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరంలో మళ్లీ పాగా వేయాలని భావిస్తున్నామని చెప్పారు. ప్రత్యర్థి చైనా అణ్వాయుధ తయారీ కేంద్రాలకు అతి దగ్గరగా ఉంటుందని, కేవలం గంట వ్యవధిలో వెళ్లవచ్చన్నారు. మరోవైపు, అఫ్గాన్ నుంచి తమ బలగాలను ఉపసంహరించుకున్న వెంటనే తాలిబాన్ ప్రభుత్వంతో చైనా దౌత్య సంబంధాలు ఏర్పరచుకుందని, చమురు వెలికితీత, కాపర్ గని పునరుద్ధరణ కోసం పెట్టుబడులు పెట్టిందని అగ్రరాజ్యం చెబుతోంది.

## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్




**న్యూ డిల్లీ :** పాకిస్థాన్ కు అగ్రరాజ్యం అమెరికా షాకిచ్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ని విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించాలంటూ యూఎన్ భద్రతా మండలిలో చైనా,పాక్ చేసిన అభ్యర్థనను అమెరికా అడ్డుకుంది. బలూచ్ ఆర్మీ, మజీద్ బ్రిగేడ్‌పై ఆంక్షలు విధించాలంటూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాక్-చైనా ఉమ్మడి బిడ్‌ను సమర్పించాయి. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎూఎఒ-ఐ, అల్ ఖైదా, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్, బలోచ్ ఆర్మీ, మజీద్ బ్రిగేడ్ సహా పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, పాక్-చైనా చేసిన ఈ అభ్యర్థనను యూఎస్, యూకే, ఫ్రాన్స్ అడ్డుకున్నాయి. ఈ గ్రూపులను ఉగ్ర సంస్థలుగా గుర్తించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొన్నాయి.కాగా, పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ పర్యటన వేళ.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. బీఎల్‌ఏని 2019లోనే.. 'స్పెషల్లీ డెజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్‌డీజీటీ)' జాబితాలో చేర్చిన అమెరికా.. మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్‌ఏలో భాగంగానే భావిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో గతనెల కీలక ప్రకటన చేశారు.ఇటీవలే కాలంలో బీఎల్‌ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్ పాక్‌లోని పలు ప్రాంతాల్లో వరుస దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. పాక్ సైన్యమే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు నిర్వహిస్తోంది. 2024లో కరాచీ ఎయిర్‌పోర్ట్, గ్వాదర్ పోర్ట్ అథారిటీపై బీఎల్‌ఏ దాడులు చేపట్టింది. ఇక ఈ ఏడాది అంటే 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ చేసి దాదాపు 300 మంది ప్యాసింజర్లను బందీలుగా చేసుకుంది. పాక్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి వారిని విడిపించింది. ఈ రైలు హైజాక్ ఘటనలో 31 మంది పౌరులు, పాక్ సైనికులు చనిపోయారు. ఇలా వరుస దాడులతో బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా గుర్తించాలని పాక్ కోరుతూ వస్తోంది.

## రష్యాలో భారీ భూకంపం



**మాస్కో :** రష్యాలో అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. పెట్రోపావ్లోవ్స్-కామ్చట్కా ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపం తీవ్రత 7.8గా నమోదు అయినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. భారీ భూకంపం సంభవించడంతో సునామీ వార్నింగ్ జారీ చేసింది. పలుచోట్ల భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు వెల్లడించలేదు.భారీ భూకంపం కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇందులో ఇంట్లో ఫర్నిచర్, లైట్లు వేగంగా కదులుతున్నట్లు కనిపిస్తున్నాయి. వారం రోజుల కిందట కూడా రష్యాలో భారీ భూకంపం సంభవించింది. కామ్చట్కా ప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనంతరం అధికారులు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఇండోనేషియాలోనూ శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. సెంట్రల్ పపువా ప్రావిన్స్, పశ్చిమ పపువాలో శుక్రవారం వేకువ జామున పలుచోట్ల భూమి కంపించింది. 28 కి.మీ దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.రష్యాలోని కామ్చట్కాలో సంభవించిన భూకంపం వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రోడ్ల మీద ఆపిన కార్లు సైతం భూకంపం తీవ్రతకు ఊగిపోవడం వీడియోలో చూడవచ్చు. వరుస భూకంపాలతో ఈ ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# ఓజీ ప్లానింగ్ అదరహో..



ఈ మధ్య పెద్ద సినిమాల రిలీజ్ ప్లానింగ్ సరిగా లేకపోవడం వల్ల వాటి ఓపెనింగ్స్ విషయంలో కొంత ఇబ్బంది తప్పడం లేదు. సెన్సార్ చేయించడంలో ఆలస్యం చేస్తున్నారు. అలాగే అదనపు రేట్లు, షోల కోసం ప్రభుత్వాల నుంచి జీవోలు తెప్పించుకోవడంలోనూ ఆలస్యం అవుతోంది. దరఖాస్తు ఆలస్యంగా చేస్తున్నారా.. అక్కడ ప్రభుత్వాల వైపు నుంచి ఆలస్యం జరుగుతోందా తెలియడం లేదు కానీ.. చాలా సినిమాలకు రిలీజ్‌కు రెండు మూడు రోజుల ముందు వరకు క్లియరెన్స్ రావట్లేదు. దీంతో బుకింగ్స్ బాగా లేటుగా మొదలు పెడుతున్నారు. దీని వల్ల జనాల సమయం వృథా అవుతోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా కోత పడుతోంది. అదనపు రేట్లు, షోల వల్ల వచ్చే ప్రయోజనం కూడా దెబ్బ తింటోంది. హరిహర వీరమల్లు, వార్-2, కూలీ.. లాంటి క్రేజీ సినిమాల విషయంలో వాటి మేకర్స్ ఇలాగే ఇబ్బంది పడ్డారు. ఐతే టాలీవుడ్ నెక్స్ట్ బిగ్ రిలీజ్ 'ఓజీ' మేకర్స్ మాత్రం ఆ తప్పు చేయలేదు. ఈ సినిమాకు ఏపీలో వారం ముందే రేట్లు, షోలకు సంబంధించిన జీవో వచ్చేసింది. డిస్ట్రిబ్యూటర్లు చాలా ముందుగానే ప్రీమియర్స్‌కు సన్నాహాలు చేసుకుంటున్నారు. మిగతా షోలకు కూడా పర్ఫెక్ట్ ప్లానింగ్ జరుగుతోంది. తెలంగాణలో అదనపు రేట్లు, షోలకు అనుమతులు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. చారిత్రక నేపథ్యం ఉన్న సినిమా అనే కారణంతో 'వీరమల్లు'కు ఛాన్స్ ఇచ్చారే తప్ప.. 'ఓజీ'కి ఆ అవకాశం ఉండకపోవచ్చు.

# వెరైటీ ఫోజులతో రాశి సింగ్ అందాలు..



# లెజెండరీ స్టార్లను ఇలా గుర్తు చేసుకోవాలి




ఇప్పటి ట్రెండ్ ఎలా ఉందంటే రీ రిలీజులకు సైతం రెగ్యులర్ టికెట్ రేట్లు పెట్టి దోచేసుకుంటున్నారు. కొందరైతే ఇంకో మెట్టు పైకెక్కి నూటా యాభై రూపాయలు ఉన్న చోట ప్రభుత్వ గరిష్ట పరిమితి ఉంది కదాని రెండు వందల దాకా పెట్టేసి అభిమానుల ఎమోషన్లను క్యాష్ చేసుకుంటున్నారు. ఈ మధ్య ఆర్టిసి క్రాస్ రోడ్స్ లో ఇదో నిత్య కృత్యంగా మారిపోయింది. అందుకే సామాన్య ప్రేక్షకులు మాకొద్దు ఈ పాత సినిమాలంటూ యూట్యూబ్, ఓటిటిలో చూసుకుంటున్నారు. ఇది గుర్తించారు కాబోలు అక్కినేని ఫ్యాన్స్ ఒక మంచి ఆలోచన చేశారు. అక్కినేని నాగేశ్వరరావు గారి 101వ జయంతి సెప్టెంబర్ 20 అంటే శనివారం వస్తోంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్ ని ఎంపిక చేసిన ప్రధాన నగరాల్లో ఉచితంగా ప్రదర్శించబోతున్నారు. వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాల్లో పైసా ఖర్చు లేకుండా ప్రేమాభిషేకం, డాక్టర్ చక్రవర్తి లాంటి క్లాసిక్స్ ని చూసేయవచ్చు. బుక్ మై షోలో చేసుకున్నా ఎలాంటి రుసుము ఉండదు. లేదా నేరుగా థియేటర్ కు వెళ్లినా ఫ్రీగా కుర్చీలో కూచుని చూసేయడమే. అక్కినేని ఫ్యాన్స్ ఎప్పటికీ మర్చిపోలేని ఆణిముత్యాల్లాంటి సినిమాలవి. ముఖ్యంగా ప్రేమాభిషేకంకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. నలభై సంవత్సరాల పాత సినిమా అయినా సరే పాటలు ఇప్పటికీ వినగానే ఊపేస్తాయి. ఇలాంటి ప్రదర్శనలు మొదటిసారి కాదు. గతంలో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన నటించిన మూడు వందల పైచిలుకు సినిమాలను రోజుకు ఒకటి చొప్పున గుంటూరు పెమ్మసాని థియేటర్ లో ఏడాది పాటు వేశారు.

# ఫైనల్‌లో తడబడ్డ నీరజ్ చోప్రా



ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత జావెలిన్ అభిమానులకు ఈసారి నిరాశ మాత్రమే మిగిలింది. దేశం ఆశలు పెట్టుకున్న స్టార్ అథ్లెట్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా ఈ టోర్నీలో తన సామర్థ్యానికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మరోవైపు, జావెలిన్ విభాగంలో బరిలోకి దిగిన మరో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ కూడా తృటిలో పతకాన్ని కోల్పోయాడు. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో జావెలిన్ విభాగంలో భారత్‌కు ఒక్క పతకం కూడా దక్కలేదు. గురువారం టోక్యో వేదికగా జరిగిన పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో మొత్తం 12 మంది అథ్లెట్లు పోటీపడ్డారు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. తన ఆరు ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా 85 మీటర్ల మార్కును దాటలేకపోయాడు. రెండో ప్రయత్నంలో విసిరిన 84.03 మీటర్లే అతని అత్యుత్తమ త్రోగా నిలిచింది. మూడో, ఐదో ప్రయత్నాల్లో ఫౌల్స్ చేయడంతో ఒత్తిడికి గురైన నీరజ్, చివరికి ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గతంలో ఒలింపిక్స్‌తో పాటు పలు అంతర్జాతీయ వేదికలపై అద్భుతాలు చేసిన నీరజ్, ఈసారి విఫలమవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే, ఇదే ఈవెంట్‌లో మరో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అంచనాలకు మించి రాణించిన సచిన్, తన అత్యుత్తమ ప్రయత్నంలో 86.27 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన థాంప్సన్ 86.67 మీటర్లతో కాంస్య పతకాన్ని గెలుచుకోగా, సచిన్ కేవలం 40 సెంటీమీటర్ల స్వల్ప తేడాతో పతకాన్ని కోల్పోయారు. పతకం చేజారినప్పటికీ, అతని పోరాటపటిమపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. సచిన్ ప్రదర్శన భారత అథ్లెటిక్స్ భవిష్యత్తుపై కొత్త ఆశలు రేకెత్తించింది.

# ఐపీఎల్ జట్లు కూడా పాక్‌ను ఓడించగలవు



ఆసియా కప్ 2025 లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్ ఎప్పటిలాగే అభిమానుల్లో విశేష ఆసక్తిని రేపింది. రెండు జట్ల మధ్య జరిగే ప్రతి పోటీ క్రికెట్ మాత్రమే కాకుండా భావోద్వేగాలకు, గర్వానికి ప్రతీకగా మారిపోతుంది. ఈసారి కూడా అదే స్థాయి హైప్ ఉండగా, చివరికి టీమిండియా అద్భుత ప్రదర్శనతో ఘనవిజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో సమష్టిగా రాణించిన భారత ఆటగాళ్లు, పాక్ జట్టును చిత్తు చేశారు. ఈ విజయం తర్వాత భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా పాక్ జట్టు ప్రదర్శనపై అభిమానులు, విశ్లేషకులు సోషల్ మీడియాలో విమర్శలు కురిపిస్తున్నారు. అంచనాలకు తగ్గట్టుగా ఆడలేకపోవడమే కాకుండా, ముఖ్యమైన సమయం లో తడబడటం పాక్ జట్టు వైఫల్యానికి కారణమని అనేక మంది అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు. పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

## స్పోర్ట్స్

# ఆఫ్ఘనిస్తాన్‌పై శ్రీలంక ఘన విజయం



అబుదాబి వేదికగా జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో శుక్రవారం ఆసక్తికరమైన మ్యాచ్ జరిగింది. అబుదాబిలోని ప్రసిద్ధ షేక్ జాయెద్ స్టేడియంలో శ్రీలంక-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరిగిన ఈ పోరు క్రికెట్ అభిమానులను ఉత్కంఠకు గురి చేసింది. టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభంలోనే శ్రీలంక బౌలర్లకు బలమైన ప్రతిఘటన ఇవ్వాలని ఆఫ్ఘన్ బ్యాట్స్‌మన్‌లు ప్రయత్నించినప్పటికీ, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోవడంతో జట్టు పీడనానికి లోనైంది. శ్రీలంకకు విజయం అందించిన ప్రధాన ఆయుధంగా నువాన్ తుషారా నిలిచాడు. తన వేగం, లైన్-లెంగ్త్, అద్భుతమైన వేరియేషన్లతో ఆఫ్ఘన్ బ్యాటింగ్‌ను చిత్తుచేసి, కీలక వికెట్లు పడగొట్టాడు. పవర్ ప్లే ముగిసేలోపు రెండు టాప్ ఆర్డర్ వికెట్లు కూల్చిన తుషారా, మధ్య ఓవర్లలో కూడా అదే రీతిలో దాడి కొనసాగించాడు. అతని స్పెల్ వల్ల ఆఫ్ఘనిస్తాన్ పెద్ద స్కోరు వైపు సాగడంలో విఫలమైంది. బంగ్లాదేశ్ కూడా ఇప్పుడు సూపర్-4కు అర్హత సాధించింది. అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. అఫ్గానిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ నబీ ఆఖరి ఓవర్‌లో వీరవిహారం చేశాడు. తన అనుభవాన్ని రంగరించి, వరుస సిక్సర్లతో జట్టు స్కోరును అమాంతం పెంచాడు. అయితే, ఆఫ్ఘన్ బౌలర్లు ఈ స్కోరును కాపాడుకోలేకపోయారు. శ్రీలంక 18.4 ఓవర్లలో 171 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. శ్రీలంక విజయానికి కుశాల్ మెండిస్ హీరోగా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కుశాల్ మెండిస్ హీరో. మెండిస్ 52 బంతుల్లో 74 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు కూడా బాదాడు. మెండిస్‌తో పాటు శ్రీలంక తరపున కుశాల్ పెరీరా కూడా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. పెరీరా 20 బంతుల్లో 28 పరుగులు చేయగా, చరిత్ అసలంక 12 బంతుల్లో 17 పరుగులతో ఆఫ్ఘనిస్తాన్ ఆశలను దెబ్బతీశాడు. చివరికి, కమిందు మెండిస్ కూడా 13 బంతుల్లో 26 పరుగులు చేశాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు స్పిన్ బౌలింగ్‌కు ప్రసిద్ధి చెందింది. కానీ ఈ డూ-ఆర్-డై మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ బౌలింగ్ తేలిపోయింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.